

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 5 జూన్ 2024 9పేజీలు


# కరీంనగర్ రికార్డు బద్దలు కొట్టిన బండి సంజయ్





- భారీ మెజార్టీతో రెండోసారి విజయం సాధించిన బండి
- కరీంనగర్‌లో వికసించిన కమలం
- 2,25,209 ఓట్ల మెజారిటీతో గెలుపు
- సంబరాల్లో మునిగిన బీజేపి శ్రేణులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంటు స్థానంలో ప్రస్తుత ఎంపీ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. రెండోసారి విజయం సాధించిన బండి సంజయ్ గతంలో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువగా 2,25,209 ఓట్ల తేడాతో సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థిపై ఘన విజయం సాధించారు. బిఆర్ఎస్ పార్టీ మూడవ స్థానానికే పరిమితం అయ్యింది. 2006 ఉప ఎన్నికల్లో కేసీఆర్‌కు 2 లక్షల 1 వేయ్యి 581 ఓట్లు, 2014లో వినోద్ కుమార్‌కు వచ్చిన మెజారిటీ 2 లక్షల 5 వేల 7 ఓట్లను మించి రావడంతో కేసీఆర్, వినోద్ కుమార్ రికార్డులను బండి సంజయ్ బద్దలు కొట్టినారు. బండి సంజయ్ కుమార్‌కు 5,85,116 ఓట్లు రాగా, రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకి 3,59,907 ఓట్లు రాగా, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ వినోద్ కుమార్‌కు 2,82,163 ఓట్లతో మూడవ స్థానానికే పరిమితం అయ్యారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్‌ను బండి సంజయ్‌కు అందజేశారు. కరీంనగర్ మరోసారి బిజెపిదే అన్నట్టుగా ఓటర్లు భారీగా ఓట్లు వేసి గెలిపించారు. తన విజయానికి కృషి చేసిన ఓటర్లకు, ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి బిజెపి పార్టీ గెలవడంతో కార్యకర్తలు అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు.

# పెద్దపల్లిలో సత్తాచాటిన కాంగ్రెస్



- ఒకప్పటి కంచుకోటను దక్కించుకున్న కాంగ్రెస్
- ఫలించిన మంత్రి శ్రీధర్ బాబు వ్యూహాలు
- 1,31,364 ఓట్ల భారీ మెజారిటీతో వంశీకృష్ణ గెలుపు
- పోరాడి ఓడిన బిజెపి అభ్యర్థి
- మూడో స్థానానికి పరిమితమైన బిఆర్ఎస్



సూర్య పెద్దపల్లి ప్రతినిధి

లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ తన సత్తా చాటింది. అసెంబ్లీ ఎన్నికల తరహా పార్లమెంట్ ఫలితాలలోను దూసుకుపోయింది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అయినా పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి ఓట్ల లెక్కింపు రామగిరి మండలంలోని జేఎన్టీయూ కళాశాలలో చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి ఓట్ల లెక్కింపు మంచిర్యాల పట్టణంలోని ఐజ ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టారు. మొత్తం 21 రౌండ్లలో ఓట్లను లెక్కించారు. 21 రౌండ్లు ముగిసే సరికి కాంగ్రెస్ 4,75,587 ఓట్లు సాధించగా, బీజేపీ 3,44,223 ఓట్లు, బీఆర్ఎస్ 1,93,356 ఓట్లు సాధించాయి. కాంగ్రెస్ అభ్యర్థి వంశీ తన సమీప అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ పై 1,31,364 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.మొదటి రౌండ్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి తన ఆధిక్యతను చాటుతూ వచ్చారు.



2లో

# పెద్దపల్లిలో సత్తా చాటిన కాంగ్రెస్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎట్టకేలకు ఒకప్పటి కంచుకోట అయినా పెద్దపెల్లి పార్లమెంట్ ను కాంగ్రెస్ తిరిగి కైవసం చేసుకుంది. ఈ స్థానాన్ని సొంతం చేసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఉన్నప్పటికీ మొదటగా వంశీకృష్ణ కు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వడంతో కొంతమంది ఎమ్మెల్యేలు వ్యతిరేకించినప్పటికీ ఆ తరువాత శ్రీధర్ బాబు అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి గెలుపు బాటను సులభతరం చేశారు. ఈ పార్లమెంట్ స్థానానికి ఇప్పటివరకు జరిగిన ఎన్నికలలో 9సార్లు కాంగ్రెస్ గెలుపొందింది. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన గడ్డం వంశీకృష్ణ తాత గడ్డం వెంకటస్వామి ఇదే పార్లమెంటు నుండి హైట్రిక్ విజయాన్ని సైతం సాధించారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత జరిగిన రెండు పార్లమెంట్ ఎన్నికలలో ఈ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. తిరిగి మరలా ఇప్పుడు పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలుపరుస్తున్న హామీలు, పెద్దపల్లిలో కాకా ఫ్యామిలీకి ఉన్న చరిష్మా వంశీకృష్ణ గెలుపొందడంలో కీలకపాత్ర వహించాయి. బిజెపి తరుపున పోటీ చేసిన గొమాసే శ్రీనివాస్ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ రెండవ స్థానానికి పరిమితమయ్యారు. ఉద్యమ పార్టీగా చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఖాతా తెరువలేదు. భారీ మెజారిటీతో గెలుపొందిన వంశీకి పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఎన్నికలలో గెలుపొందిన ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. విజయం అనంతరం వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ తన గెలుపు ప్రజల విజయం అని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కృషితోనే తాను గెలుపొందానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపుకు సహకరించిన ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, అట్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్, వినోద్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వంశీకృష్ణ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి.



**పెద్దపల్లి పార్లమెంట్**

గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్) 475587

గోమాసే శ్రీనివాస్ (బిజెపి) 344223

కొప్పుల ఈశ్వర్ (బిఆర్ఎస్) 193356

**131360 ఓట్ల మెజారిటీతో గడ్డం వంశీకృష్ణ విజయం..**

**పోస్టల్ బ్యాలెట్ ఓట్లు...**

వంశీకృష్ణ (కాంగ్రెస్)..5407

శ్రీనివాస్ (బిజెపి)...5116

ఈశ్వర్ (బిఆర్ఎస్)...1465

**పోస్టల్ బ్యాలెట్ లో వంశీకృష్ణ 291 ఓట్ల ఆధిక్యం సాధించారు...**

**నోటాకు 5711 ఓట్లు...**

# అమరుడైన ఆత్మబంధువు

**- గుండెపోటుతో మృతి చెందిన సమాజసేవకుడు గుండా తిరుపతయ్య - ఆయన మృతి సమాజానికి తీరని లోటు**

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గుండా తిరుపతయ్య (75) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు ఆర్ఎస్ఎస్ విహెచ్పి కార్యకర్తగానే కాకుండా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధిగా దీర్ఘకాలం పాటు నిబద్ధతతో సేవలందించిన ఆయన అంతిమ శ్వాస వదిలాడు తిరుపతయ్యకు భార్య ఇద్దరు కుమారులు ఓ కూతురు ఉన్నారు జమ్మికుంట పట్టణంలో అధికంగా ఉన్న వైశ్య సామాజిక వర్గ ప్రతినిధిగా ఆర్యవైశ్య సంఘం తరపున దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నాడు ఓవైపు ఆర్ఎస్ఎస్ విహెచ్పి కారకమాలలో కొనసాగుతూనే పట్టణంలో జరిగిన ప్రతి సామాజిక సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తిరుపతయ్య భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండేది పట్టణంలో ఉన్న అనేక దేవాలయాలలో జరిగే ఉత్సవాలలో తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ అందరిలో ఒకడుగా ఆజాతశత్రువుగా పేరుపొందాడు

**చావు ఇంట్లో ఆత్మబంధువు**



శుభకార్యాలలో అందరూ పాల్గొంటారు ఆశుభ కార్యాలలో పాల్గొనడానికి ఎవరు ఇష్టపడరు కానీ ఇందుకు విరుద్ధంగా జమ్మికుంట పట్టణంతోపాటు పరిసర ప్రాంతాలలో ఎవరైనా మృతి చెందితే మొట్టమొదటిగా గుండా తిరుపతయ్య అక్కడికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చేవారు అంత్యక్రియలకు కావలసిన ఏర్పాట్లన్నీ దగ్గరుండి నిర్వర్తించేవారు చావు ఇంటికి ఎవరు వెళ్ళని కొన్ని సందర్భాలలో కూడా గుండా తిరుపతయ్య తానే ముందు ఉండి అంత్యక్రియలు జరిపిన సంఘటనలుగా ఉన్నాయి చావు ఇంట్లో ఆత్మబంధువుగా మెదిలి వారికి అవసరమైన సలహాలు సూచనలు సహాయం అందించేవారు ఈ సేవలన్నీ కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా తనకు పరిచయం ఉన్న అన్ని సామాజిక వర్గాలలో 500 వరకు అంత్యక్రియల్లో జరిపించారు

**ఆయన కళ్ళు సజీవం**

తన జీవితాంతం సమాజ సేవ కోసం పనిచేసిన కూడా తిరుపతయ్య తన మరణాంతరం కూడా అదే ఒరవడిని కొనసాగించారు గతంలోని నేత్రదానం చేయగా మంగళవారం ఉదయం ఆయన నేత్రాలను హైదరాబాద్ ప్రసాద్ ఐ హాస్పిటల్ వైద్యులు సేకరించారు,గుండెపోటుతో మృతి చెందిన తిరుపతయ్యకు జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం నాయకులతోపాటు వ్యాపారులు అన్ని వర్గాల ప్రజ లు పలు పార్టీల నాయకులు ఘన నివాళులు అర్పించారు.

# శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి పేరున అన్నదానానికి ఏర్పాట్లు

**– బియ్యం సేకరణకు పాత్రలు పంపిణీ – శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయ వ్యవస్థాపకులు : సౌజన్య–శ్రీనివాస్ గౌడ్**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో గల శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి పేరున అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించడానికి ఈనెల 5 6 తేదీలలో రెండు రోజులపాటు పట్టణంలోని అమ్మవారి భక్తుల ఇంటి వద్దకు అమ్మవారి సేవకులు వచ్చి బియ్యం సేకరణ చేస్తారని శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయ వ్యవస్థాపకులు గొడిశెల సౌజన్య శ్రీనివాస్ గౌడ్ దంపతులు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి పేరున ప్రతీ అమావాస్య రోజున నిర్వహించే అన్నదాన సేవా కార్యక్రమంలో భాగంగా బియ్యం దాతలు ప్రతిరోజూ పిడికెడు బియ్యాన్ని,రూ.1 నాణెం అమ్మవారి సేవకులు ఇచ్చే అక్షయ పాత్రలో వేయాలని, పిడికెడు బియ్యం, ఒక రూపాయి నాణేలు వేసిన అక్షయపాత్రను అమ్మవారి సేవకులు వచ్చి సేకరిస్తారని, ప్రతి అమావాస్యకు నిర్వహించే అన్నదాన సేవా కార్యక్రమాలలో పాలుపంచుకొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.అన్నదాన సేవా కార్యక్రమానికి సహకరించిన భక్తులకు,దాతలకు ప్రతినెల విడతలవారీగా 30 మంది మహిళలకు శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారికి కట్టించిన చీరను ఇవ్వడం జరుగుతుందని శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయ వ్యవస్థాపకులు గొడిశెల సౌజన్య–శ్రీనివాస్ గౌడ్ దంపతులు వెల్లడించారు.







## బండి సంజయ్ గెలుపు పై బిజెపి శ్రేణుల సంబరాలు...

**- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్.**

**సూర్య గంభీరావుపేట**

కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ రెండవసారి భారీ మెజారిటీతో గెలవడం పట్ల గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ నాయకులతో కలిసి సంబరాలు నిర్వహించారు. బిజెపి శ్రేణులు టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. బిజెపికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు కొక్కు దేవేందర్ చిలుక ప్రశాంత్ చిలుక నాగరాజ్ రాకేష్ నారాయణ బండ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో... దుబాయ్ లో ఉరేసుకొని వలసజీవి ఆత్మహత్య

**సూర్య కోనరావుపేట**



ఉన్న ఊరిలో ఉపాధి కరువై బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం వెళ్లిన ఓ వలసజీవి అప్పుల బాధతో అక్కడే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి ఎల్లయ్య గౌడ్ (45) ఉపాధి కోసం 6నెలల క్రితం కంపనీ వీసాపై దుబాయ్ వెళ్లాడు.గతంలో మస్కట్,దోహా ఖతార్ దేశాలు వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలో దుబాయ్ వెళ్లిన జీతం తక్కువగా ఉండడంతో ఎంత చేసిన అప్పులు తీర్చలేననే బాధతో తీవ్ర మనస్తాపం చెంది మంగళవారం తను ఉంటున్న రూమ్ లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో నిమ్మపల్లిలో విషాదం నెలకొంది. మృతునికి భార్య రేణుక, కుమారుడు రెహ్వాన్ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



## బిజెపి విజయోత్సవ సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో, కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మూడవసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడబోతున్న సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో గాంధీ చౌక్ వద్ద పట్టణ బిజెపి అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టపాసులు కాలుస్తూ విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్,అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు,జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్ యాదవ్,పత్తిపాక సురేష్,కొండ నరేష్,ఎనగంటి నరేష్,గాజుల సదానందం,మోర శ్రీహరి,ఎర్రం విజయ్,భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురం పై జనసేన జెండా ఎగరవేసిన పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పిఠాపురం లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గెలిచినందుకు గాను పెంచాల సంతోష్ ఆధ్వర్యంలో కళ్యాణ్ అభిమానులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెంచల సంతోష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తనకు ఇచ్చినటువంటి 21 యొక్క సీట్లలో గెలవడం మా అభిమానులందరికీ గర్వకారణమని రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ ఉన్నతమైన పదవులు అధిరోహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల మహేందర్, ఉప్పు కళ్యాణ్, పెంచాల మనోజ్, బాలసాని వంశీ, నర్రా అరవింద్, నర్రా నరేష్, కిరణ్, బాలసాని అనిల్, బొంగు శేఖర్ తో పాటుగా పలువురు పవన్ అభిమానులు పాల్గొన్నారు.

# నన్ను ఓడించాలని కుట్ర చేస్తే కేసీఆర్ అడ్రస్ గల్లంతైంది

- కరీంనగర్ ప్రజలు దమ్మేందో చూపారు
- 6 గ్యారంటీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ అంతు చూస్తాం
- కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా...
- మోదీహవాతోనే ఇంతటి మెజారిటీ దక్కింది
- కాంగ్రెస్ విష ప్రచారంతోనే దేశవ్యాప్తంగా బీజేపీ మెజారిటీ తగ్గింది
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"బండి సంజయ్ గలీజోడు... ముస్లింలంతా ఏకమై ఆయనను ఓడించాలని కేసీఆర్ పిలుపునిచ్చిండు... ఏమైంది.. అందరూ ఏకమై నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. కేసీఆర్ అడ్రస్సే గల్లంతు చేశారు"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. తనను ఓడించేందుకు ఒక వర్గం ఓట్లను ఏకం చేయాలనుకున్న కేసీఆర్, కాంగ్రెస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి కరీంనగర్ ప్రజల దమ్ము చూపారని కొనియాడారు...కరీంనగర్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హవాతోనే తనకు ఇంతటి మెజారిటీ దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాడి ఆ పార్టీ అంతు చూస్తామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు ముగిసిన అనంతరం బండి సంజయ్ ఎస్సారార్ కళాశాల వద్దకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా ధన్యవాదాలు. తొలిసారి నన్ను 89 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపిస్తే... ఈసారి అంతకంటే అత్యధిక భారీ మెజారిటీ ఇచ్చి నాపై నమ్మకం ఉంచి మరోసా మీకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు మీ అందరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నా. ఇది ప్రజా విజయం... ఈ విజయం బీజేపీ కార్యకర్తలకే అంకితం. మోదీగారి అద్భుతమైన పాలనను గుర్తించి ప్రజలు కట్టబెట్టిన విజయమిది. కరీంనగర్ సహా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే మోదీ మరోసారి ప్రధాని కావాలనే లక్ష్యంతో నాకు భారీ మెజారిటీ అందించారు అని అన్నారు. తెలంగాణ అంతటా మోదీ హవా కొనసాగింది. లేకుంటే ఇంతటి విజయం సాధ్యమయ్యేది కాదు... ఇతర పార్టీలు ఎన్నికల సందర్భంలో అనేక తప్పుడు ప్రచారాలు చేసినా,కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదు. బండి సంజయ్ కరీంనగర్ బిడ్డగా, తమవాడిగా భావించి ఆదరించి ఓటేసినందుకు అందరికీ పాదాభివందనాలు. కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా. ఈ విజయం కరీంనగర్ ప్రజలకు, కార్యకర్తలకు, మోదీకి అంకితం. గత 3 నెలలుగా కార్యకర్తలు అన్నీ వదులకుని శ్రమించి నా గెలుపు కోసం పనిచేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నేను పోరాడిన తీరు, కరోనా టైంలో సేవ చేసిన తీరు. పాదయాత్రతోసహా ప్రజాహిత యాత్ర చేసిన తీరును గమనించి ఆదరించినందుకు సంతోషంగా ఉంది అని అన్నారు.రాబోయే రోజుల్లోనూ అదే పంథాను కొనసాగిస్తూ ప్రజల పక్షాన ఉంటా. తెలంగాణ ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలుసహా హామీలన్నీ అమలు చేయించేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ ప్రజల పక్షాన ముందుండి కొట్లాడతాం. కాంగ్రెస్ మెడలు వంచైనా సరే హామీలను అమలు చేయిస్తాం.. అందుకోసం ప్రజల పక్షాన ఉధ్రుత ఉద్యమాలు చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నాం. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా....మీరు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.. 6 నెలలు దాటింది. మరో 3 నెలలు టైమిస్తున్నాం... ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీలతోసహా హామీలన్నీ అమలు చేసి తీరాలి. లేనిపక్షంలో ప్రజలందరినీ ఏకం చేస్తాం... తెగించి కొట్లాడతాం. కాంగ్రెస్ సంగతి చూస్తాం అని అన్నారు.మా లక్ష్యం నెరవేరింది. బండి సంజయ్ కు ఓటేస్తే... ఆయన మోదీకి ఓటేస్తారని నమ్మకంతో గెలిపించారు. తద్వారా నరేంద్రమోదీ ముచ్చటగా మూడోసారి ప్రదాని కాబోతున్నరు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గతంకంటే ఎక్కువ నిధులు తీసుకొస్తా. మరింత అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తానని అన్నారు.కరీంనగర్ లో ఒక వర్గం మళ్లీ ఒక్కటై నన్ను ఓడించేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వాళ్ల ఓట్ల కోసం కక్కుర్తి పడ్డారు. కేసీఆర్ సైతం కరీంనగర్ కు వచ్చి ముస్లింలంతా ఒక్కటై బండి సంజయ్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. చివరకు ఏమైంది? కేసీఆర్ అడ్రస్ గల్లంతు చేశారు. కేసీఆర్ రికార్డును బద్దలు కొట్టి అత్యధిక మెజారిటీ తనకు కట్టబెట్టి కరీంనగర్ ఫ్రజలు ఓటు బ్యాంకు దమ్మేందో చూపెట్టారు. దయచేసి ముస్లిం వర్గం ఆలోచించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మిమ్ముల్ని ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. దయచేసి అన్ని వర్గాలను సమానంగా చూడాలన్నదే తన అభిమతం. నా వర్గాన్ని తక్కువ చేస్తే అంతు చూస్తాం... రాబోయే రోజుల్లో రాబోయేది మోదీ రాజ్యమే. రామరాజ్యమే అని అన్నారు.రాజ్యాంగం మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని ఇండీ కూటమి దేశవ్యాప్తంగా విష ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులను గురిచేసింది. ఇంటికో లక్ష రూపాయలు అకౌంట్లో వేస్తామంటూ సాధ్యంకాని హామీలు గుప్పించి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేసింది వాళ్లకు దేశం ఎటుపోయినా సంబంధం లేదు... రాజకీయ లబ్ది కోసం ఎన్నడూ చేయనన్ని కుట్రలు చేశారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. దక్షిణ భారతం, ఉత్తర భారతం అంటూ దేశాన్ని చీల్చేందుకు కూడా వెనుకాడలేదు.. వీటితో ప్రజలు



అయోమయానికి గురయ్యారు. లేకుంటే ఎన్డీఏకు 4 వందల సీట్లు వచ్చేవి. అయినప్పటికీ తెలంగాణ ప్రజలు వాస్తవాలు గ్రహించి బీజేపీకి అత్యధిక సీట్లు కట్టబెట్టారు అని అన్నారు.









సేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 5 జూన్ 2024 4


# కోరుట్ల పురపాలక సంఘానికి టిజిపిసిబి గ్రీన్ ఛాంపియన్ అవార్డు

**సూర్య కోరుట్ల**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చే కోరుట్ల పురపాలక సంఘం టిజిపిసిబి గ్రీన్ చాంపియన్ అవార్డుకు ఎంపికైనట్లు మున్సిపల్ కమిషనర్ బి .తిరుపతి తెలిపారు. ఇట్టి అవార్డు ను బుధవారం తెలంగాణ చీఫ్ సెక్రటరీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ ఏ. శాంతి కుమారి ఐఎఎస్ చేతుల మీదుగా హైదరాబాద్ లో అందుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.ఇట్టి సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కోరుట్ల



పట్టణ పరిధిలో డి ఆర్ సి సిసెంటర్ ద్వారా చెత్తను తడి- పొడి చెత్త గా వేరు చేస్తూ పర్యావరణానికి హానికలుగకుండా ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చుటకు మున్సిపల్ ఆటోల ద్వారా సేకరించిన చెత్తను వివిధ రకాలుగా వేరుచేసి రీసైక్లింగ్ కొరకు పంపడం జరుగుతున్నదని ఇందుకుగాను తెలంగాణ ప్రభుత్వ పొల్యూషన్ కంట్రోల్ బోర్డురాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సర్వే నిర్వహించి మన కోరుట్ల మున్సిపాలిటీని “టి జి పి సి బి గ్రీన్ ఛాంపియన్” అవార్డుకు ఎంపిక అయినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకరించినందుకు గాను పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## అంటువ్యాధుల ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట ఆరోగ్య మందిర్ ను జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న పరిస్థితుల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని శ్రీనివాస్ సూచించారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా ప్రజలు అంటువ్యాధులు దరిచేరకుండా నడుచుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి కోరారు. తిప్పన్నపేట ఆరోగ్యమందిర్ లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ఏ ఎన్ ఎం, ఆశలను అడిగితేలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, పడాల మమత, లావణ్య, ఆశాలు రజిత, భార్గవి, నవిత, నవ్య జమున తదితరులున్నారు.

## బాలు పాటలు చిరస్మరణీయం

**- కళాశ్రీ అధినేత గుండేటి రాజు**

**సూర్య జగిత్యాల**



తెలుగు సినీ సంగీత ప్రపంచంలో స్వర్గీయ గాన గందర్వుడు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం పాటలు పాటక ప్రపంచానికి చిరస్మరణీయం అని కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు అన్నారు. మంగళవారం ఎస్పి బాలు జయంతి సందర్భంగా జగిత్యాలలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాయకులు ఆయన పాటలు పాడి తలచుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యామ్ సుందర్, బుసారపు శ్రీనివాస్ గౌడ్, గాయకుడు అభి, బోనగిరి దేవయ్య, వొళ్ళం మల్లేశం, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, బానుక మహేష్, అరె శంకర్ తదితరులు హాజరయ్యారు.

## గ్రూప్ వన్ పరీక్ష కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి...

**- డిపో మేనేజర్ కు వినతి..**

**సూర్య మెట్‌పల్లి టౌన్**



గ్రూప్ వన్ పరీక్ష కోసం మెట్‌పల్లి డిపో పరిధిలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని. బీ ఆర్ ఎస్ నాయకులు డిపో మేనేజర్ ను కోరారు. మంగళవారం డిపో మేనేజర్ వేధవతి కి వినతి పత్రం అందజేశారు ఈనెల 9వ తేదిన జరిగే గ్రూప్ వన్ పరీక్ష ఉన్నందున చుట్టుపక్కల గ్రామాల పరిధిలో వందల సంఖ్యలో విద్యార్థులు ఉన్నందున అట్టి విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డిపో పరిధిలోని అన్ని రూట్ లలో పరీక్ష రాసే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు లు ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రవీణ్, మొరపు తేజ, గుండవేని ప్రణయ్ గౌడ్, కొండ్లెపు శ్యాం ప్రసాద్, సలీమ్,అభిషేక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిజెపి సంబరాలు

**సూర్య కథలాపూర్**



పార్లమెంటు ఎన్నికలలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా బండి సంజయ్ భారీ మెజారిటీ తో గెలవడంతో మంగళ వారం మండల బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ రెండు లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలవడం మోడీ విజయమని అన్నారు. ఇంతటి భారీ మెజారిటీ ఇచ్చిన పార్లమెంటు నియోజక వర్గ ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు పాటసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. భాజపా నాయకులు అన్ని గ్రామాల్లో స్వీట్లు పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మల్యాల రమేశ్, బద్రి సత్యం, తోట గంగారెడ్డి, జిల్ల సత్యనారాయణ, క్యాతం లింగారెడ్డి, తెడ్డు మాహేశ్, గాండ్ల స్వామి,గడ్డం రాజరెడ్డి (ఎంపి), ప%శీ% జాల వెంకట రాములు, ముంజ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కాకా వారసుడి గెలుపు పట్ల హర్షం

**సూర్య జగిత్యాల**



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా యువనాయకులు గడ్డం వంశీకృష్ణ ఎన్నికకావడం పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గట్టు గంగారాం, గాదే ప్రభాకర్, బుర్ర రమేష్, కనకయ్య, చల్ల తిరుపతి, గడ్డం నారాయణ, ధమ్మ లక్ష్మణ్ తదితరులు హర్షం ప్రకటించారు. పెద్ధపల్లి స్థానం నుండి కాకా వెంకటస్వామి, ఆయన కుమారుడు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ ఇప్పుడు మనవడు వంశీకృష్ణలు మూడు తరాల వ్యక్తులు ఎంపీలుగా గెలవడం పెద్ధపల్లి గడ్డం వంశానికి కంచుకోటగా నిలిచిపోయిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి జగిత్యాలలో మంగళవారం మాట్లాడుతూ కాకా వారసుడిగా ఎన్నికల్లో పోటీచేసిన మొదటి సారి భారీ విజయాన్ని వంశీకృష్ణ సొంతం చేసుకోవడ0 పట్ల కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ధపల్లి పార్లమెంట్ పరిధిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు ,కాంగ్రెసు పార్టీ శ్రేణులు మండు వేసవిలో ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం విస్తృత ప్రచారం నిర్వహించడం మూలంగా వంశీకృష్ణకు భారీ మెజార్టీ వచ్చిందని అన్నారు. వంశీకృష్ణ గెలుపుతో పెద్ధపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని దాంతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## అరవింద్ గెలుపు పై సంబరాలు...

**సూర్య మెట్‌పల్లి**



నిజామాబాద్ ఎంపీ గా ధర్మపురి అరవింద్ గెలుపొందడంతో బీజేపీ పార్టీ పట్టణ కార్యదర్శి ఏదులపురం కుమార్ ఆద్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రంజిత్, ఆర్ కే. రాజ్ కుమార్, కలిగోట వేణు, మ్యడపు అశోక్, శశి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డి వెంటే

**- నియోజకవర్గంలో కాంగ్రెస్ కు మెజారిటీ ఇచ్చిన ఓటర్లు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల నియోజకవర్గ ప్రజలు జీవన్ రెడ్డి వెంటే ఉన్నామని నిరూపించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల నియోజకవర్గంలో పోలైన 1,74,837 ఓట్లకు గాను మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు 74,298 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి 76145 ఓట్లు వచ్చాయి. జీవన్ రెడ్డి బిజెపి అభ్యర్థిపై 1847 ఓట్ల ఆధిక్యంలో నిలిచారు. బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ కు 16194 ఓట్లు వచ్చాయి. జీవన్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తారని నియోజకవర్గ ప్రజల గట్టి నమ్మకం. ఈ నేపథ్యంలో బిజెపి హావా కొనసాగినప్పటికీ జగిత్యాల నియోజకవర్గ ప్రజలు జీవన్ రెడ్డి కే మెజారిటీ ఓట్లు వేసి తమ మద్దతు తెలిపారు.

## కేంద్రంలో,నిజామాబాద్‌లో బీజేపీ గెలుపు పట్ల సంబరాలు

**సూర్య,రాయికల్**



కేంద్రంలో బిజెపి పార్టీ అత్యధిక సీట్లు గెలవడం పట్ల నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో ఎంపీగా ధర్మపురి అరవింద్ ఘనవిజయం సాధించడం పట్ల రాయికల్ మండల బిజెపి నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు టపాసులు కాల్చితూ స్వీట్ల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాదులో ధర్మపురి అరవింద్ గెలవడం,కేంద్రంలో బిజెపి మళ్ళీ అధికారంలోకి రావడం శుభ పరిణామం అని,ఇది దేశ ప్రజలందరి ఘనవిజయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లెడ దర్మపరి,పార్టీ సీనియర్ నాయకులు కుర్మా మల్లారెడ్డి,గజెంగి అశోక్,ఆసన్న,సామల్ల సతీశ్, పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి మల్లారెడ్డి,భూమేష్,సంతోష్, రాయికల్ మండల,పట్టణ బిజెపి నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన పాల పదార్థాలను అందుబాటులో ఉంచడమే శక్తి డెయిరీ లక్ష్యం

**- కోరుట్ల పట్టణంలో శక్తి మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవం..**

**సూర్య కోరుట్ల టౌన్**



అందరికీ అందుబాటులో శక్తి డెయిరీ పాల ఉత్పత్తులను ఉన్నాయని,నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని,వినియోగ దారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని శక్తి డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్ రావు, తెలిపారు.శక్తి మిల్క్ పార్లర్ ను శక్తి డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్ రావు , మున్సిపల్ కౌన్సిలర్ సంగం లింగన్న చేతుల మీదుగా కోరుట్ల పట్టణ కేంద్రంలో శక్తి మిల్క్ పార్లోర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో వుండే విధంగా పార్లర్ ను ఏర్పాటు చేశామని,పార్లర్ ను ప్రజలు,వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శక్తి డెయిరీ అన్ని రకాల పాలు ,పెరుగు,నెయ్యి, పన్నీరు, దుద్ పేడ, లస్సీ బటర్ మిల్క్, బాదం మిల్క్, బాసుంది,కోవా ఉత్పత్తులు స్వచమైన,నాణ్యత ప్రమాణాలతో తయారు చేయబడి వినియోగదారులకు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్లర్స్ మేనేజర్ డీ.జాన్సన్,రిజిన్ సేల్స్ కె.రమేష్, జూనియర్ సేల్స్ మేనేజర్ టీ. మదన్ మోహన్ రెడ్డి , సేల్స్ ఎస్క్యూటివ్ బీ.సాయి విగ్నేష్, పార్లర్ నిర్వహకులు ద్యావనపల్లి ప్రభాకర్ శక్తి డైరీ మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అరవింద్‌ను సన్మానించిన డాక్టర్ రఘు

**సూర్య మెట్‌పల్లి**



నిజామాబాద్ పార్లమెంట్ మెంబర్ గా విజయం సాధించిన ధర్మపురి అరవింద్‌ను కోరుట్ల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణిలో 5 కోట్ల మొక్కలతో...14,680 హెక్టార్ల ప్లాంటేషన్

**-గ్రామాల్లో 2.25 కోట్ల మొక్కలను పంచాం**
**-ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు**
**-సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణియులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏటా జూన్-5 న జరుపుకుంటాం. ఈ కార్యక్రమం మన భూమిని రక్షించడానికి మరియు రక్షించవలసిన తక్షణ అవసరాన్ని గుర్తుచేస్తుందని సింగరేణి సీ అండ్ ఎండీ నేనావత్ బలరాం నాయక్ పేర్కొన్నారు. 1972లో ఐక్యరాజ్యసమితి చే ప్రకటించబడిన ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్త అవగాహన పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ చర్యలు ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందని, ప్రతి సంవత్సరం, ఒక విభిన్న థీమ్ తో నిర్వహించబడుతుందని, ఇది పర్యావరణ సమస్యలను ప్రతిబింబిస్తూ ఏకీకృత ప్రపంచ ప్రతిస్పందన ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సంవత్సరం థీమ్ నేల పునరుద్ధరణ, ఎడారి, కరువును తట్టుకునే శక్తి ' దీనిని ఈ సంవత్సరం సౌదీ అరేబియా నిర్వహిస్తున్నదని, నేడు మనం ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లు విస్తరమైనదన్నారు. వాతావరణ మార్పు అటవీ నిర్మూలన, కాలుష్యం, మరియు జీవవైవిధ్య నష్టం వంటివి మన భూమాత యొక్క ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని, పర్యావరణాన్ని పరిరక్షించే విధానాలను రూపొందించడంలో మరియు అమలు చేయడంలో ప్రభుత్వాలు కీలక పాత్ర పోషిస్తున్నా యన్నారు. భారత ప్రభుత్వం 2030 నాటికి 2005 స్థాయిలో జీడీ పీ ఉద్యోగాల తీవ్రతను 45 శాతం తగ్గించడం, 2019 నాటికి పునరుత్పాదక ఇంధన వనరుల నుండి 50% విద్యుత్ ను సాధించడం లక్ష్యంగా ఉంచుకుందని, అదే విధంగా సింగరేణిలో మైనింగ్ కార్యకలాపాల వల్ల గాలి, నీరు మరియు భూ వనరులపై ప్రభావాలను పర్యవేక్షించి అధునాతన సాంకేతికతల ద్వారా వివిధ కాలుష్య నియంత్రణ చర్యలను అమలు పరచడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఇప్పటివరకు 5 కోట్ల మొక్కలతో 14,680 హెక్టార్లను ప్లాంటేషన్ కిందకు తీసుకొని



రావడం జరిగిందని, అలాగే గ్రామస్తులకు 2.25 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, దీని ద్వారా సాలిన 2.14 మిలియన్ టన్నుల కర్బన్ ఉద్గారాలను తగ్గించగలిగామన్నారు. నీరు మానవాళికి ఎంత అవసరమో అందరికీ తెలుసునని, అందుకు నేటి సంరక్షణ ప్రయత్నాల్లో భాగంగా నీటిపారుదల మరియు గృహ వినియోగం కోసం ఘని నుండి బయటకు తీసిన నీటిని శుద్ధి చేసి అందించడం జరుగుతుందన్నారు. పర్యావరణ బాధ్యతతో చుట్టుపక్కల గ్రామాలలో వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఇంకొకడు గుంతల నిర్మాణం, సాగునీటి చెరువులో పూడికతీత, చెక్ డ్యాముల నిర్మాణం, అర్బన్ పార్కుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 234.5 మెగా వాట్స్ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, సౌర శక్తి వంటి పునరుద్బాంధక శక్తి వనరులను ఉపయోగించడం ద్వారా మరియు విద్యుత్తును పొదుపు చేసి పరికరాలు, లైటింగ్ సిస్టంలను ఉపయోగించడం వలన సాలిన 0.31 మిలియన్ టన్నుల గ్రీన్ హౌస్ వాయువులు వెలువడకుండా చేయగలుగుతున్నామన్నారు. భవిష్యత్తులో 297.5 సౌర విద్యుత్పత్తికి ప్రణాళికలు రూపొం దించడం జరుగుతుందని, మంచి భవిష్యత్తు కోసం, వ్యర్థాల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లో వాడకాన్ని నివారించడం, నేటి సంరక్షణ మొదలైన వాటికి సంబంధించిన జీవన శైలిలో మార్పు యొక్క ప్రాముఖ్యతపై ఉద్యోగులు మరియు స్థానిక సమాజంలో పర్యావరణ అవగాహన కూడా కల్పించబడుతుంది. అంతేకాకుండా పర్యావరణ పునరుద్ధరణకు ప్రాధాన్యతమిస్తూ, సమగ్ర గని మూసివేత మరియు పునరుద్ధరణ ప్రణాళికలను అవలంబిస్తుందన్నారు. ఇందులో భాగంగా పునరావసం కల్పించడం, ఆవాసాలను పునరుద్ధించడం మరియు స్థానిక వృక్షజాలం మరియు జంతుజాలం యొక్క పున ప్రవేశంతో సహజీవ వైవిధ్యాన్ని రక్షించడానికి మరియు పరిరక్షించే చర్యలు అమలు చేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ సంరక్షణలో వ్యక్తిగత చర్యలు కీలకపాత్రమైన పాత్ర పోషిస్తాయి. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు లైఫ్ ( లైఫ్-లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్)కార్యకలాపాలను నిర్వహించడం పర్యావరణ పరిరక్షణలో ఒక భాగం ఉదాహరణకు ఇంధనం ఆదా చేయడం, నీటి వృధాని అరికట్టడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించడం ద్వారా సంయుక్తంగా పర్యావరణాన్ని రక్షించిన వారం అవుతామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో ప్రపంచ సంఘీభావం మరియు ఐక్యమత్య శక్తికి నిదర్శనమని, మన భూమాత యొక్క శ్రేయస్, తద్వారా మానవాళి ఉనికి కి మనం చేసే పర్యావరణ కార్యక్రమాలలో గట్టిగా ముడిపడి ఉందని, మనం ఈ రోజు జరుపుకుంటున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం తో సుస్థిరమైన పర్యావరణ విధానాలకు మద్దతు ఇవ్వడానికి,పర్యావరణ సారధ్య సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉందామని, మనమంతా కలిస్తేనే, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన మరియు మరింత సూత్రమైన భవిష్యత్తును అందించగలుగుతామన్నారు.

# బాధిత కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఫతే హైమద్ కుటుంబానికి చెందిన రజాక్ కు మంగళవారం వారి మిత్రమ్మందం రూ 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు.ఈ కార్యక్రమంలో బసవత్తుల జ్ఞానేంద్రాచారి, అరెల్లి శ్రీనివాస్, అంబాల కుమార్, పిన్నింటి విష్ణువర్ధన్ రెడ్డి, పంజాల సురేష్, మోడెం మునేష్, ఓల్లమల్ల తరుణ్, గడబోయిన రాజేందర్, కొత్తపల్లి కుమార్ స్వామి, మారం దేవేందర్ రెడ్డి, బొల్లి సురేష్,ఏరెడ్డి మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీ గెలుపు పై బాణాసంచా పేల్చి ,స్వీట్ల పంపిణీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లాలోని స్థానిక బస్టాండ్ సమీపంలో పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తి రాజయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వర్ బాయ్,పెద్దపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్ కుమార్, గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్,గుర్రాల రాజు బొడ్డుపల్లి అశోక్, మూర్తి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు నలువాల రంజిత్, ధర్గుల సతీష్,అంతడుపుల ఓదెలు, రొడ్డ రామ్మూర్తి,పోతుల ప్రవీణ్, రొడ్డ దేవేందర్,రెడ్డిమల్ల రమేష్, పొగాకుల సదయ్య,బొంకూరి మల్లేష్,బొంకూరి సాగర్ లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**-ఎస్సై శ్రావణ్ కుమార్**

**సూర్య సుల్తానాబాద్**



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. ఇటీవల సుల్తానాబాద్ పట్టణంలో లారీ బీభత్సంతో ఒకరు మృతి చెందగా మరొకరు హాస్పటల్ చికిత్స పొందుతూ ఉండటంతో సుల్తానాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు మంగళవారం ఎస్ ఐ శ్రవణ్ కుమార్ ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు. వాహనాల వేగాన్ని నియంత్రించేలా దుబ్బపల్లి, గర్రెపల్లి, కాట్నపల్లి, పట్టణం లోని స్వప్న కాలనీ , అంబేద్కర్ చౌరస్తా, పూసాల చౌరస్తాలను గుర్తించి బ్యారికెట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించే విధంగా చర్యలు చేపడతామని, ప్రతి రోజు వాహనాల తనిఖీలతో పాటు డ్రంకెన్ డ్రైవ్ చేపడతామని అన్నారు. మూల మలుపుల వద్ద సూచికలు, రేడియం స్టిక్కర్లతో బోర్డులు, బ్లింకింగ్ లైట్స్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులకు రోడ్ సేఫ్టీ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరిగిందని ఏమైనా ప్రమాదం జరిగితే, గ్రూప్ లో తెలియజేస్తే తక్షణమే ప్రమాదం జరిగిన సంఘటన చేరుకుంటాని కు పోలీస్ సిబ్బంది చేరుకుంటామని తెలిపారు. అలాగే రోడ్డుకు ఇరువైపుల ఉన్న సీసీ కెమెరాలు పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# గడ్డం వంశీకృష్ణ గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పార్లమెంటు ఎన్నికల్లో పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ గా మారడం ఖాయం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. కాక తనయుడిగా గడ్డం వంశీకృష్ణ పార్లమెంటులో ఎంపీగా సంతోషదాయకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో పెద్దపెల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, నాయకులు బంగారు రమేష్, అల్లం దేవేందర్,మాదాసు సతీష్, పొట్యాల మొండయ్య, రానవెన శ్రీనివాస్, సబ్బని రాజమల్లు, గీసరాజు,రానవేన క్రాంతి,సోన్నాయి టెంకం శివరామకృష్ణ, జిన్న రామచంద్రారెడ్డి, ఆశాడపు సురేష్,తాండ్ర సురేష్, ద్యాగేటి రామచంద్రం, ఎనగంటి రవి, శ్రీశైలం గౌడ్, శ్యామ్, కుమార్, శ్రీనివాస్, సురేష్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి ఎంపీ గా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందడం తో పాటు ఇండియా కూటమి కేంద్రంలో అధికారం దిశగా ముందుకు పోతుండడం పట్ల పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గీతాలాపనలో 'మనోడు'

- కాల్వ శ్రీరాంపూర్ వాసికి అరుదైన ఛాన్స్
- సింగర్‌గా రాణిస్తున్న మహమ్మద్ హైమత్
- వెల్లువెత్తుతున్న అభినందనలు









**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాలాపనలో మారుమూల గ్రామ వాసి భాగమై అరుదైన ఘనతను దక్కించుకున్నాడు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ సంబరాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నూతన "జయ జయహే తెలంగాణ" గీతాలాపన సభ్యుల్లో కాల్వ శ్రీరాంపూర్ వాసి అవకాశం పొందాడు. తెలంగాణ గేయానికి అందెశ్రీ పాట రాయగా, ఆస్కార్ అవార్డు గ్రహీత, ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ అయిన కీరవాణి ఆధ్వర్యంలో స్వరకల్పన చేశారు. దీంతో మండల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉన్నత చదువుల కోసం వెళ్లి.. సింగర్ గా రాణిస్తూ..**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ రజాక్-సఫియా దంపతుల కుమారుడైన మొహమ్మద్ హైమత్ గత 14 సంవత్సరాల క్రితం 2010 లో ఎంబీఏ కోర్సు చదవడానికి హైదరాబాదుకు వెళ్ళాడు. ఆయనకు పార్థసారథి అనే సింగర్ తో పరిచయం ఏర్పడి కీర్తన స్టూడియోలో సంగీతం నేర్చుకున్నాడు. ఒకపక్క ఎంబీఏ పూర్తి చేస్తూ మరోపక్క స్టూడియో కు వచ్చిన సాహిత్య కళాకారులతో పరిచయం ఏర్పడి వారికి తాను పాటలు పాడి తన గొంతుకకు పదును పెంచుతూ.. శభాష్ అనిపించుకున్నారు. అదే కాకుండా యూట్యూబ్ ఫేమస్ చరణ్ అర్జున్ మ్యూజిక్ డైరెక్టర్ వద్ద కొరస్, ట్రాక్ సింగర్ గా మంచి పేరు తెచ్చుకున్నారు. దాంతో అనేకమంది సాహిత్య కళాకారుల వద్ద కోరస్, ట్రాక్ సింగర్ గా సినిమా ఇండస్ట్రీలో పరిచయం ఏర్పడి సుమారు 400 పాటలకు సింగర్, కోరస్, ట్రాక్ సింగర్ గా రాణిస్తూ.. సినిమా ఇండస్ట్రీలో మంచి పేరు సాధించాడు.

**కీరవాణి టీమ్‌లో కీలక సింగర్‌గా..**

హీరో నాగార్జున సినిమా రాజన్న చిత్రం, సవ్యసాచి సినిమాల ద్వారా సంగీత దర్శకులు కీరవాణికి, దగ్గరయ్యారు. దీంతో సంగీత దర్శకులు కీరవాణికి అనుచరుడుగా పలు సినిమా పాటలకు సింగర్,కోరస్,ట్రాక్ సింగర్‌గా కొనసాగుతున్నారు.

**టర్నింగ్ పాయింట్ గా "కాలం నీతో నడవదు"**

మొహమ్మద్ హైమత్ కు తెలంగాణ రాష్ట్ర గీతాలాపనలో గ్రూప్ సాంగ్ లో మెయిన్ సింగర్ గా అవకాశం దక్కింది. అలాగే తెలంగాణలో కాలం నీతో నడవదు.. పాట పాడి కెరీర్ కు టర్నింగ్ పాయింట్ గా మారింది. స్వతహాగా సుమారు 10 పాటలకు కంపోజ్ చేశారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సైతం పాటలు పాడారు. అదే కాకుండా ఈ భాషల్లో డబ్బింగ్ సినిమాలకు ఎన్నో పాటలు పాడారు. చాలామంది సంగీత మ్యూజిక్ డైరెక్టర్లతో పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారు.

**బాహుబలి, త్రిబుల్ ఆర్ లో భాగమైన మొహమ్మద్ హైమత్..**

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చారిత్రాత్మకంగా నిలిచిపోయిన బాహుబలి, త్రిబుల్ ఆర్ సినిమాలలోనూ భాగమయ్యారు. బాహుబలి సినిమా మొదటి, రెండవ పార్ట్ లలో కోరస్ సింగర్ గా, బ్యాక్ గ్రౌండ్ సింగర్ గా మంచి పేరు సంపాదించుకున్నారు. అదే కాకుండా 400 సినిమాలే కాకుండా సీరియల్స్ లో, ప్రైవేట్ సాంగ్స్ అనేకం పాడారు.

**అవకాశాలు.. అందిపుచ్చుకొని..**

2012లో లవ్ సైకిల్ సినిమా లో ఫస్ట్ సాంగ్ అగస్త్య మ్యూజిక్ డైరెక్టర్ ఆధ్వర్యంలో అవకాశం వరించింది. సంగీత దర్శకులు కీరవాణికి కీబోర్డు ప్లేయర్ గా పని చేస్తున్న జీవన్ బాబు పరిచయంతో కీరవాణితో పరిచయం ఏర్పడి అవకాశాలను అందిపుచ్చుకున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణలో ఫేమస్ పాటైన కాలం నీతో నడవదు, నందమూరి కళ్యాణ్ రామ్ బింబిసారా సినిమాలో ఓతేనే పలుకుల అమ్మాయి, త్రిబుల్ (ఆర్ ఆర్ ఆర్) ఆర్ సినిమా లో ఎత్తువ జెండా, సవ్యసాచి సినిమాలో టిక్ టిక్ టిక్ పాట, కొత్తజంట సినిమాలో అరెరే పిలుపు పాట, లవర్స్ సినిమాలో ఎంతో తెలియని దూరం పాట, తదితర సినిమాలతో పాటు అనేక సినిమాల్లో పాటలు పాడి తన నైపుణ్యాన్ని చాటుకున్నారు.

**పోలీస్ గీతాల్లోనూ ప్రతిభ..**

మొహమ్మద్ హైమత్ పోలీసుల గీతాలు పాడి ఔరా.. అనిపించి అధికారులను మెప్పించి హైదరాబాద్ కమిషనర్ తో సన్మానించబడ్డారు. అదే కాకుండా ఎంతోమంది సంగీత డైరెక్టర్లతో, కళాకారులతో, హీరోలతో అనేకసార్లు అభినందించబడి సత్కారాలు పొందారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర గీతాలాపనలో గ్రూప్ సాంగ్ లో మెయిన్ సింగర్ గా పాట పాడిన హైమత్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అభినందించారు.

### సీఎం అభినందించడం మర్చిపోలేను..




తెలంగాణ రాష్ట్ర గీతాలాపనలో అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించడాన్ని జీవితంలో మరిచిపోలేను.మంచి సింగర్ గా పేరు తెచ్చుకోవాలని ఉంది. మంచి సింగర్ గా పేరు తెచ్చుకొని తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి పేరు తీసుకొస్తా.

మొహమ్మద్ హైమత్ సింగర్.

# బండి సంజయ్ గెలుపు పై బీజేపీ సంబరాలు



**సూర్య, చొప్పదండి**

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బండి సంజయ్ కుమార్ గెలుపొందడంతో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బాణాసంచ కాల్చుతూ, నృత్యం చేస్తూ, స్వీట్లు పంపిణీ చేసి బిజెపి పట్టణ కార్యకర్తలు అందరూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ బండి సంజయ్ కి పట్టణంలో సుమారు 6000 ఓట్లు వేసి బండి సంజయ్ గెలుపుకు సహకరించిన పట్టణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెపురీ సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్, గుండెటి వెంకటరమణ, మంచికట్ల మల్లేష్, జీట్ట కుమార్, మంద శ్రీరామ్, చల్లా అనూష్, తాడురి శివ, అనుకారి సాయికృష్ణ, సిరిపురం గంగారాం,మేడిచలిమి చంద్రయ్య పుదరి మధు, వడ్లురి సుధాకర్, బోల్లం లక్ష్మీకాంతం,అనుమాండ్ల కోటేష్, ఎలిగెటి వికాస్, కొక్కుల ప్రానిత్, రాజేందర్, స్వర్గం కళ్యాణ్, దండే సురేష్, రంజిత్,పవన్, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

**సూర్య, వీణవంక**

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి విజయదంకా మోగించింది. కాగా బిజెపి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్, మల్కాజ్ గిరి ఎంపీగా ఈటల రాజేందర్ లు భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో బిజెపి నాయకులు ఆనందం వ్యక్తం చేసి బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రె నాని, కొలిపాక శ్రీను, గోనెల పెద్దులు, దూలం సురేష్, ఆర్సం శ్రీను, తిరుపతి, రమేష్, శ్రీను హరీష్, అనిల్, శ్రీకాంత్, సురేష్, వీరేందర్, నాగరాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు వార్త ప్రసారం చేసిన యూట్యూబర్ పై కేసు నమోదు

**సూర్య మెట్‌పల్లి**

తన యూట్యూబ్ ఛానల్ లో తప్పుడు వార్త ప్రసారం చేసిన యూట్యూబర్ పై సెక్షన్ 384, 501 ల క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. గట్టిపెల్లి రాజశేఖర్ అనే యూట్యూబర్ విలేకరి అని చెబుతూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాడని. అందులో భాగంగా నీ మీద పోలీస్ స్టేషన్ లో పిర్యాదు వచ్చింది ఆ పిర్యాదు గురించి నా ఛానల్ లో ప్రసారం చేయకుండా ఉండేందుకు 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయగా తన కొడుకు ఫోన్ పే నుండి 5 వేల రూపాయలు పంపగా మళ్ళీ వాటిని తిరిగి పంపించి 25 వేలు ఇవ్వాలని అడగగా ఇవ్వకపోవడంతో తన యూట్యూబ్ ఛానల్ లో తాను ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకున్నానని అసత్యపు వార్తను ప్రసారం చేసి పరువుకు భంగం కలిగించాడని అసత్యపు వార్తల పేరుతో తన పరువుకు భంగం కలిగించడంతో పాటు, విలేకరిని అని చెబుతూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గట్టిపల్లి రాజశేఖర్ అనే వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి పట్టణానికి చెందిన మహ్మద్ షాకీర్ సిద్ధిఖి పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# రాస్తా రోకోల పేరుతో శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

**-సమస్య ఉంటే సంబంధిత అధికారులకు పిర్యాదు చేయలి.**

**- శాంతి భద్రతలకు భంగం కలిగించిన 52 మందిపై కేసులు నమోదు**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాస్తా రోకోల పేరుతో రోడ్ల మీదకు వచ్చి ప్రజా రవాణాకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల కాలంలో రాస్తారోకో పేరుతో రోడ్డు పైకి వచ్చి ఆందోళన చేసిన పలువురిపై కేసులు నమోదు చేశారు.గత సోమవారం గంభీర వుపేట్ మండలం గోరంటల గ్రామానికి చెందిన గొల్లపల్లి ఎల్లయ్య అనే వ్యక్తి రోడ్ ప్రమాదంలో చనిపోగా ఎల్లయ్య కి సంబంధించిన బందువులు ప్రమాదానికి కారణమైన వ్యక్తి నుండి పోలీసులు నష్ట పరిహారం ఇప్పించాలని గోరంటాల బస్టాండ్ వద్ద రోడ్డుపై కూర్చుని ప్రజ రవాణాకు ఇబ్బంది కలిగించారని ఎస్పీ వివరించారు. పోలీసులు సర్ది చెప్పినా వినకుండా ఇబ్బందులు గురిచేసినా కుమిరిశెట్టి మహేందర్, మెండే సుమన్, అలివేలి మురళి, శనిగరపు ముత్తయ్య, అలి వెలి లక్ష్మయ్య , దండవేని మురళి అనే ఆరుగురు



వ్యక్తులు పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండా కి చెందిన మమత అనే మహిళ ఆత్మహత్య చేసుకొని చనిపోగా మమత కి సంబంధించిన కుటుంబ సభ్యులు మమత మరణానికి గోలియనాయక్ తండాకి చెందిన సతీష్ కారణం అని ఆరోపిస్తూ, పోలీస్ వారికి పిర్యాదు చేయకుండా సతీష్ ఇంటి పై దాడి చేసిన సంఘటనలో 10 మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ముందు వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండాలో చనిపోయిన మమతకు న్యాయం జరగాలని పోలీసులకు పిటిషన్ ఇవ్వమంటే ఇవ్వకుండా రోడ్ పై కూర్చుని ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ పోలీసు వారు చెప్పిన వినకుండా ఇబ్బందులు గురిచేసిన 5 మందిపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో వివిధ సందర్భాల్లో చనిపోయిన వారికి సంబంధించిన బందువులు ఏమైనా నష్టపరిహారం పోలీసులు ఇప్పించాలని రోడ్ల పై కూర్చుని ప్రజాశాంతికి భంగం కలిగించడంతోపాటు ప్రజ రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ ఇబ్బందులు గురిచేసిన వారిపై ఇప్పటి వరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 9 కేసులలో 52 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు.ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పిర్యాదు చేయాలని, సమస్యపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.చట్టాన్ని తమ చేతులోనికి తీసుకుని రోడ్ల మీదకు వచ్చి సామాన్య ప్రజానీకానికి,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠిన వ్యవహరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

## కేటీఆర్ అడ్డాలో సత్తా చాటిన బండి

**- సిరిసిల్ల నియోజకవర్గం లోను మెజార్టీ సాధించిన బండి సంజయ్**

**- మూడో స్థానంతో సరిపెట్టుకున్న కాంగ్రెస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి విజయం సాధించి రికార్డు సృష్టించిన బండి సంజయ్ కేటీఆర్ అడ్డా అయినా సిరిసిల్ల నియోజకవర్గం లోను తన సత్తా చాటారు. రెండు లక్షల 25 వేల ఓట్లకు పైచిలుకు మెజార్టీ సాధించిన బండి సంజయ్ గత రికార్డులను తిరగరాసి కొత్త రికార్డు సృష్టించారు.బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ పై సిరిసిల్ల నియోజకవర్గం లో 6748 ఓట్ల మెజారిటీ సాధించారు. ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆధిపత్యాన్ని కొనసాగించిన బండి సంజయ్ సిరిసిల్లలో మాత్రం తొలుత కొంత వెనుకబడ్డారు. కౌంటింగ్ ప్రారంభమైన తర్వాత పార్లమెంటు పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఆధిపత్యం కొనసాగించిన బండి సంజయ్ ఒక సిరిసిల్ల నియోజకవర్గం లో మాత్రం బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ కంటే వెనుకబడి ఉన్నారు. కానీ 13వ రౌండ్ తర్వాత క్రమంగా పుంజుకుని బిఆర్ఎస్ అభ్యర్థి కంటే ఎక్కువ ఓట్లను సాధించారు. చివరి రౌండ్ ముగిసే సమయానికి సిరిసిల్ల నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ మొత్తం 72,559 ఓట్లు సాధించి ముందంజలో ఉండగా, బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ 65811 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు 33610 ఓట్లు సాధించి మూడవ స్థానంతో సరిపెట్టుకున్నారు.

**-పరువు నిలుపుకున్న కేటీఆర్**

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తన నియోజకవర్గంలో మెరుగైన ఓట్లు సాధించి పరువు నిలుపుకున్నారు. మొదటి నుంచి తన ఎమ్మెల్యే ఎన్నికల కంటే కూడా ఎక్కువ కష్టపడి సిరిసిల్ల నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి ఎక్కువ ఓట్లు సాధించేందుకు కేటీఆర్ శాయశక్తుల కృషి చేశారు. దీంతో ప్రతి చోట మూడవ స్థానానికే పరిమితమైన బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం లో మాత్రం గౌరవప్రదమైన ఓట్లను సాధించి రెండవ స్థానంలో నిలిచింది.

## బండి గెలుపుతో సంబరాలు

**సూర్య బోయినపల్లి**



పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఘన విజయం సాధించినందుకు. బోయిన్పల్లి బిజెపి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు భూత్ అధ్యక్షులు పాల్గొని టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

## మండలంలో గాలివాన బీభత్సం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది ఈ గాలి వాన కు ప్రజలు వణికిపోయారు. గాలివాన తీవ్రత మండలంలో ఎక్కువగా ఉండి మల్యాల గ్రామానికి చెందిన మేర వెంకటేష్ రేకుల షెడ్డు ఇంటి పై రేకుల కప్పు కొట్టుకొని పోయింది. అలాగే నర్సింగాపూర్ గ్రామంలో చెట్టు విరిగి కొలకాని రాజయ్య కు చెందిన ఎద్దు మృతి, గేదె నడుము విరిగింది.

## ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు చేయాలి

**- ఎజ్యాక్సీనేషన్ పై ఆశాలకు అవగాహన**

**- డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు**

**సూర్య కోనరావుపేట**



ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు వైద్య సిబ్బం దికి సూచించారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పటల్ ప్రోగ్రామ్స్ రికార్డు లను పరిశీ లించారు. అనంతరం బీసీజి వ్యాక్సినేషన్ పై ఆశ కార్యకర్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిం చాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకునేలా అవగా హన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్, సిహెచ్ఓ బాలచందర్, సూపర్వైజర్లు శ్రీదేవి,రషీద్, ఏఎన్ఎంలు, సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు..మెరుపులతో వర్షం

**-సాయంత్రం వరకు సుర్రుమన్న సూరీడు**

**-చల్లభద్ద వాతావరణం-ఊపిరి పీల్చుకున్న జనం.**

**సూర్య గంభీరావుపేట**



వాతావరణం మార్పుతో ఒక్కసారిగా ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో మంగళవారం సాయం త్రం వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎండ మండింది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి వర్షం కురిసింది. గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు ముచ్చర్ల లింగన్నపేట నర్మాల తదితర గ్రామాలలో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో వర్షం కురిసింది. రోజంతా ఎండ ఉక్కపోతతో సతమతమైన ప్రజలు వర్షపు జల్లులతో ఉపశమనం పొందారు. వేసవి తీవ్రత అధికంగా ఉండే రోహిణి కార్తెలో అకాల వర్షం చల్లటి గాలులతో ప్రజలకు ఉపశమనం లభించింది.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల పరిధిలోని 33 /కెవి పీడర్ మెయింటెనెన్స్ కారణంగా విద్యుత్ సబ్ స్టేషన్ లు గంభీరావుపేట లింగన్నపేట నర్మాల కొత్తపల్లి 33/11కెవి కు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మండల కేంద్రంతోపాటు ముస్తఫా నగర్ జగదాంబ తండా జిల్లెల్లపల్లి లక్ష్మీపూర్ లింగన్నపేట ముచ్చర్ల కొత్తపల్లి శ్రీ గాధ రాజుపేట నర్మాల దేశాయిపేట గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని సెస్ ఏఈ రిషిక ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కు అందజేత...

**సూర్య గంభీరావుపేట**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించగా సోమవారం రోజున బాధిత కుటుంబ సభ్యులకు సిరిసిల్ల తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ నాయకులు చెక్కును అందజేశారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన నూనె సత్యం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా పార్టీ ప్రమాద బీమా రూ.2 లక్షల విలువగల చెక్కును భార్య లహరి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దవేణి వెంకట యాదవ్, ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి శేఖర్ గౌడ్ వెంకటేష్ దుబాసిరాజు కొత్తపల్లి శ్రీనివాసులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పోపా ఆధ్వర్యంలో అభినందన సభ

**సూర్య సిరిసిల్ల టౌన్**



పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పాలిసెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందన సభ ఏర్పాటు చేశారు.సిరిసిల్ల పోపా ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ శిక్షణ ఇవ్వగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల ముగింపు వేడుకలు నిర్వహించారు.నిరుపేద కార్మిక కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ కోచింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ ను నిర్వహించినట్లు నిర్వాహకులు పున్న%శీ% చందర్ తెలిపారు.45 రోజుల పాటు సిరిసిల్ల ప్రాంత పద్మశాలి నిరుపేద కుటుంబాల విద్యార్థిని విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉచితంగా పాలిసెట్ శిక్షణ,స్పోకెన్ ఇంగ్లీష్ ను నిర్వహించినట్లు తెలిపారు.ఈ శిక్షణలో పాలిసెట్ లో ప్రకటించిన ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సిరిసిల్ల విద్యార్థులు సాధించడం అభినందనీయమని అన్నారు.రానున్న రోజుల్లో పోపా ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పున్నం చందర్ అన్నారు.

### ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తలకిందులు చేస్తూ ఇండియా కూటమి

# అధికంగా సీట్లు గెలుచుకోవడం సంతోషకరం

### - కరీంనగర్ పార్లమెంటు నుండి కాంగ్రెస్ గెలుపుకు ప్రయత్నించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

### - రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశవ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తలకిందులు చేస్తూ ఇండియా కూటమి అధికంగా సీట్లు గెలుచుకోవడం సంతోషకరం...ఇండియా కూటమి సభ్యులందరికీ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంటు ఫలితాల్లో భాగంగా రాష్ట్ర రవాణ ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ హుజురాబాద్ నియోజకవర్గాల ఇన్చార్జిలతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమికి ఓట్లు వేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై ప్రజలకు ఉన్న ప్రేమ స్పష్టమవుతుంది .మొదటిసారి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసిన రాజేందర్ రావు గారికి 3 లక్షల 54 వేల ఓట్లు రావడం పట్ల రేవంత్ రెడ్డి గారి నాయకత్వానికి ఇది ఒక ప్రశంసగా మేము భావిస్తున్నాము అని అన్నారు.ఇప్పటికైనా మతపరమైన విద్వేషాలకు కరీంనగర్ ను కేంద్రాన్ని చేయకుండా ప్రజా సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరించాలని బండి సంజయ్ గని కోరుతున్నాం అని అన్నారు. రాబోయే కాలంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని గెలుచుకొని కాంగ్రెస్ కంచు కోటగా మలుచుకుంటామని అన్నారు. గతంలో ఇద్దరు మంత్రులు నలుగురు శాసన సభ్యులు



ఉన్నటువంటి బీఆర్ఎస్ నేడు ఒక సీటు గెలవకపోవడం పట్ల ఏ ముఖం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తుందని అడుగుతున్నాం.భారీ యజెండాతో రాబోయే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటాం.ఈ ఎన్నికల్లో గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ కు ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలనీ అన్నారు. మా అభ్యర్థి రాజేందర్ రావు గారి గెలుపు కోసం అందరం కష్టపడ్డాం అందరినీ కలుపుకొని పోయే ప్రయత్నం చేసినాము అయినా ఈ స్థానం గెలవకపోవడం పట్ల వారికి క్షమాపణలు చెబుతున్నాము.స్థానిక సంస్థల్లో రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు స్థానాల కంటే ది బెస్ట్ రిజల్ట్స్ వచ్చే విధంగా కృషి చేస్తాము అని అన్నారు.నేటితో ఈ నియోజకవర్గానికి స్థానికేతరుడైన వినోద్ కుమార్ పీడ పోయింది అని అన్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ప్రకటించడంలో ఆలస్యం జరగడం ప్రచారానికి కేవలం 15 రోజుల గడువు మాత్రమే ఉండడం వల్ల అక్షింతలు పంచడం మొదలు సంవత్సరం క్రితం నుండే బిజెపి అభ్యర్థి మతపరమైన మరియు అయోధ్య రామ మందిరం లాంటి అంశాలతో రాజకీయ ప్రచారం చేయడం ఇతర విషయాలు ఓటమికి కారణంగా మారాయి అని అన్నారు.ఎన్నికల రణరంగంలో మా గొంతును ప్రజల వద్దకు చేర్చిన పాత్రికేయ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ విలేకరుల సమావేశంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు పురుమల్ల శ్రీనివాస్, ప్రణవ్ బాబు, ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆఖరపు భాస్కర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఏం డి తాజ్, బానోతు స్రావాన్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, పడాల రాహుల్, అబ్దుల్ రహమాన్, మల్యాల సుజిత్ కుమార్, కెడం లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులు అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు, ప్రజలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలింగ్ తో పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజవుగా పూర్తయిందని పేర్కొన్నారు. మంగళవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా సాగిందని వివరించారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు ఈ ప్రక్రియలో భాగస్వాములైన అధికారులకు సిబ్బందికి అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పని చేశారని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందు జాగ్రత్తగా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని పేర్కొన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

### - వేసవి సెలవులు ముగుస్తున్న నేపథ్యంలో.....

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ తల్లి ఆలయంలో భక్తులతో కిటకిట లాడింది. ఈ సందర్భంగా భక్తులు బోనాన్ని అలంకరించి, నెత్తిన పెట్టుకొని,డప్పు చప్పుళ్లతో, ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని, క్యూలైన్లో వేచి ఉండి అనంతరం పోచమ్మ తల్లికి బోనం,ఓడి బియ్యం,కల్లుసాక,సారె తో పాటుగా పట్నం మొక్కులు చెల్లించుకున్నారు. వేసవి సెలవులు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివసాయి, పర్యవేక్షకులు హరిహరనాథ్,సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ అడ్డా.. గడ్డం కుటుంబం అడ్డా అని ఆనాడే చెప్పా

### -ఇచ్చిన మాట ప్రకారం గెలిపించుకున్నాం -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం గడ్డం కుటుంబం అడ్డా అని ఎన్నికల సమయంలో తాను చెప్పిన విధంగా ప్రజలు ఆశీర్వదించడం సంతోషంగా ఉందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం వెలువడిన లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1,31,364 ఓట్ల మెజారిటీతో గెలుపొందడాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాజ్ ఠాకూర్ మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం చేయడంతో విజయాన్ని సొంతం చేసుకోవడం జరిగిందని అన్నారు. పార్టీ హై కమాండ్ కు ఇచ్చిన మాట ప్రకారం వంశీకృష్ణను మంత్రి శ్రీధర్ బాబు తో పాటు ఎమ్మెల్యేలందరం కలిసి గెలిపించుకోవడం జరిగిందని చెప్పుకొచ్చారు. గడ్డం వంశీకృష్ణ గెలుపుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని, రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని వివరించారు. అధికారికంగా వంశీకృష్ణ గెలుపును అధికారులు ప్రకటించడంతో రామగుండం నియోజకవర్గంలో పండగ వాతావరణం సంతరించుకుంది. ఇక్కడే ఉన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, జి.వివేక్ వెంకటస్వామి, విజయ రమణారావు అందరూ కలిసి వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి వారు కూడా స్వీట్లు తినిపించుకున్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తుల అరెస్ట్

**సూర్య బోయినపల్లి**

లోకసభ ఎలక్షన్ కౌంటింగ్ సమయంలోవైన్స్ లు బంద్ ఉన్న సందర్భంలో అక్రమంగా మద్యం అమ్మచ్చున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు బోయిన్పల్లి మండలం కోరం, వెంకట్రావుపల్లి గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్ముచున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ స్టేషన్ సిరిసిల్ల సిఐ ముస్తఫా,ఎస్ఐ ప్రణీత్ గౌడ్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మాజిద్ , జి.శ్రీను, ఏ శీను పాల్గొన్నారు.






# హుజురాబాద్ లో మారిన పార్టీల బలాబలాలు

## - ప్రజా తీర్పు పై సర్వత్ర చర్చలు

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీల బలాబలాలు మార్చివేశాయి. పార్లమెంటు ఎన్నికల సమయంలో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల అంచనాలు ఒకరకంగా ఉంటే.... ప్రజల తీర్పు మరొక రకంగా మారడంతో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం 2,36,872 ఓట్లు ఉండగా 1,84,170 ఓట్లు పోలయ్యాయి. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు 73,280 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు 50,306 ఓట్లు, టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు 47,379 ఓట్లు లభించాయి.

**పార్లమెంట్ లో ఫలితాలు తారుమారు...**

గత అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో 80,333 ఓట్లు సాధించి టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించి రికార్డు సృష్టించారు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ 63,460 ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో, కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు 53,164 ఓట్లు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. అయితే డిసెంబర్ లో జరిగిన ఎన్నికలకు, మే లో జరిగిన ఎన్నికలకు ఫలితాల్లో అనూహ్యమైన తేడా కనబడింది. ప్రథమ స్థానంలో ఉన్న కారు పార్టీ తృతీయ స్థానంలోకి, ద్వితీయ స్థానంలో ఉన్న బిజెపి ప్రథమ స్థానంలోకి, తృతీయ స్థానంలో ఉన్న కాంగ్రెస్ ద్వితీయ స్థానంలోకి మారింది. ఈ ఫలితాలను చూసి బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబరం వ్యక్తం చేస్తుండగా, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సైతం ద్వితీయ స్థానం




పొందగా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల ముందు గెలిచిన టిఆర్ఎస్ ఆరు నెలల తర్వాత ప్రజాదరణ కోల్పోయి మూడో స్థానంలోకి వెళ్ళింది. ఈ పరిస్థితిని గులాబీ తమ్ముళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు.

**కారు స్థానాన్ని ఆక్రమించిన బిజెపి....**

హుజురాబాద్ నియోజకవర్గం మొదటి నుండి టిఆర్ఎస్ కు కంచుకోటగా ఉండేది. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అధిక మెజార్టీతో విజయం సాధించినప్పటికీ అప్పుడు టిఆర్ఎస్ లో మంత్రి గా ఉన్న ఈటల రాజేందర్ హయాంలో హుజురాబాద్ లో కారు గుర్తుకే మెజారిటీ లభించింది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి బంపర్ మెజారిటీ వచ్చినప్పటికీ హుజురాబాద్ లో మాత్రం ఓట్లు రాబట్టలేకపోయింది. తర్వాత కాలంలో ఈటల రాజేందర్ టిఆర్ఎస్ నుండి బయటికి రావడం బిజెపి నుండి పోటీ చేయడం, ఉప ఎన్నికల్లో విజయం సాధించడం జరిగిపోయింది. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 3000 ఓట్లను మాత్రమే సాధించి డిపాజిట్ కోల్పోయింది. తరువాత మారిన పరిస్థితుల్లో 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఈటల రాజేందర్ పై విజయం సాధించారు. కౌశిక్ రెడ్డి 80,333 ఓట్లు సాధించగా, ఈటల రాజేందర్ 63,460 ఓట్లు సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు 53,164 ఓట్లు సాధించి మూడో స్థానంలో ఉన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ లాంటి నాయకుడు ఈసారి లేకపోయినప్పటికీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లాంటివారు తప్ప పెద్ద నాయకులు లేకపోయినా ఈ ఎన్నికల్లో 73,280 ఓట్లు హుజురాబాద్ నియోజకవర్గంలో రావడం బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామాలయం, మోడీ ప్రభావం మెజార్టీ పెరగడానికి కారణాలుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**కాంగ్రెస్ లో ఉత్తేజం.....**

గత అసెంబ్లీ ఎన్నికలకు, పార్లమెంట్ ఎన్నికలకు 3000 ఓట్లు తగ్గినప్పటికీ తృతీయ స్థానం నుండి ద్వితీయ స్థానంకు రావడం వొడితల ప్రణవ్ బాబు కృషి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వల్లనే జరిగిందని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**టిఆర్ఎస్ లో అంతర్మదనం....**

హుజురాబాద్ నియోజకవర్గంలో ఆరు నెలల క్రితం మెజార్టీ పొంది ఇప్పుడు మూడో స్థానానికి దిగజారి పోవడం పట్ల గులాబీ తమ్ముళ్లు తీవ్ర విచారంలో మునిగారు. బోయినపల్లి వినోద్ కుమార్ కు హుజురాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో మంచి ఓట్లు వచ్చినప్పటికీ పార్టీ పరిస్థితి మూడో స్థానానికి రావడం పట్ల కొంత మంది నాయకుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే వారికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తే పార్టీ పరిస్థితి మెరుగుపడుతుందని వారంటున్నారు. ఏది ఏమైనా ఎన్నికల ఫలితాలు హుజురాబాద్ లో పలు చర్చలకు దారితీసాయి.

## టిడిపి గెలుపు తొ కొడిమ్యాలలో సంబరాలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని అంగడిబజార్ లొ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుర్రం నర్సయ్య గౌడ్ ఆధ్వర్యం లో ఘనంగ విజయోత్సవ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుర్రం నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించిందనీ తెలిపారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా మరో సారి గెలవడం అనందగా ఉంది అని అన్నారు. తెలుగు దేశం పార్టీ కి తెలంగాణ లొ పూర్వవైభవం వస్తుంది. అని చెప్పారు. కేంద్రం లో నారా చంద్రబాబు నాయుడు పాత్ర కీలకం గా ఉంటుంది అనీ చెప్పారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుర్రం నర్సయ్య గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గజ్జల కరుణాచారి, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాపర్తి నర్సి%శీ%గా రావు, గుర్రం మల్లేశం గౌడ్, యెల్లం పరమేశ్వర్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి నాయకుల సంబరాలు

**సూర్య కోనరావుపేట**



కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ మరోసారి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కోనరావ పేట మండలం నాగారంలో బిజెపి నాయకులు పటాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు మాట్లాడుతూ.... మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉంటుందని, బిజెపితోనే పేదల సంక్షేమం జరుగుతుందని అన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ,బిజెపి ప్రధాన కార్యదర్శిలు వెలిశాల రవి, బొల్లారం తిరుపతి, నాయకులు మేకల ప్రదీప్, అన్నవెని రాములు,అసరి తిరుపతి,జాప రాములు,కొమ్ము తిరుపతి, గంగయ్య,యూత్ నాయకులు నగేష్, ,అభి,బాలకిషన్,బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు

### - వేములవాడ మున్నూరుకాపు సంఘం సభ్యులు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్నూరుకాపు సంఘం సభ్యులు మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా వరుసగా రెండోసారి అఖండ భారీ మెజారిటీతో బండి సంజయ్ కుమార్ గెలుపొందిన నేపథ్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి, రాజన్న లడ్డూ ప్రసాదం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంపీ బండికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వేములవాడ పట్టణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు నామాల పోశెట్టి,అధ్యక్షులు బింగి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఉప్పల దేవరాజు,జయారపు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ ఉన్నారు

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యం

### - ట్రాన్స్ కో డిఈ లక్ష్మారెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో విద్యుత్ వినియోగదారులకు సమస్యలు ఏర్పడితే పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు, దీని కోసం ప్రత్యేక సెల్ ఫోన్ లను ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్ కో డిఈ లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని వివిధ మండలాల్లో విద్యుత్తు వినియోగదారులకు సమస్యలు ఏర్పడితే వాటి పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఫోన్ నెంబర్లను కేటాయించినట్లు, సమస్యల పరిష్కారానికి వీటికి ఫోన్ చేయాలని ఆయన సూచించారు. హుజురాబాద్ టౌన్ విద్యుత్ వినియోగదారులు 9491075402, 9440811451, హుజురాబాద్ రూరల్ ప్రాంత వినియోగదారులు 9491074659, 9440811452, పెద్ద పాపయ్య పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులు 9491074658, 850012022 7 నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు.

## ఘనంగా ఇంజనీరింగ్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా. శంకర్ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డా. కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ నిర్మాణంలో ముఖ్యపాత్ర వహిస్తారని, విద్యార్థులు ఎక్కువగా సొంతగా పరిశ్రమలు స్థాపించి ఇతరులకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, హ్యూమానిటీస్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ వి. రాజేశ్వర రావు, డీన్ లు డా. యోగేష్ కుండలి, డా. ఎంవి. సతీష్ కుమార్, డా. కె. ప్రవీణ్ కుమార్ రావు, అకాడమిక్ ఇంచార్జీ డాక్టర్ జి. మల్లయ్య, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అణచివేత,అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళలంతా ఐక్యంగా ఉండి పోరాడాలి

### - ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమాజంలో అణిచివేతకు, అత్యాచారాలకు,హత్యలకు, అవమానాలకు వ్యతిరేకంగా మహిళలంతా ఐక్యంగా ఉండి పోరాటాలు నిర్వహించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వ పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద భారత జాతీయ మహిళా సమాఖ్య 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య పతాకాన్ని మల్లవ్వ ఎగురవేశారు.ఈ సందర్భంగా మల్లవ్వ మాట్లాడుతూ భారత జాతీయ మహిళా సమాఖ్య 1954లో ఆవిర్భవించిందని అప్పటినుండి నేటి వరకు సమాజంలో ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన వారికి అండగా మహిళా సమాఖ్య పోరాడుతుందని, మహిళలు అనేక రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు సమాజంలో ముందుకు వస్తున్నారని, వారందరికీ పాలక ప్రభుత్వాలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగంలో పెద్దపీట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేటికీ సమాజంలో మహిళలపై అనేక అత్యాచారాలు,లైంగిక వేధింపులు,వరకట్న వేధింపులు జరుగుతున్నాయని మహిళల రక్షణ కోసం పాలకవర్గాలు కఠిన తరమైన చట్టాలను తీసుకువచ్చి మహిళలకు అండగా ఉండాలని కోరారు.అన్ని రంగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మహిళలపై ఎంతైనా ఉందని మల్లవ్వ అన్నారు.కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు గూడెం లక్ష్మీ, జిల్లా సహాయ కార్యదర్శి కొట్టే అంజలి,నాయకురాళ్లు కేతవ్వ,రజిత,స్వప్న, భారతి,మమత తదితరులు పాల్గొన్నారు.




## బండి విజయం పట్ల హుజురాబాద్ లో సంబరాలు

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఘన విజయం సాధించడం పట్ల మంగళవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మిఠాయిలు పంచి పెట్టారు. మూడవసారి మోదీ ప్రధాని కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు అంకతి శ్రీనివాస్, శశిధర్, గంగిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, సబ్బని రమేష్, నరాల రాజ శేఖర్, యాళ్ల సంజీవరెడ్డి, తూముల శ్రీనివాస్, సమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

